

# దేవరకద్ర లో తీవ్ర యూరియా కొరత

వేరే మందు బస్తా తీసుకుంటేనే యూరియా బస్తా ఇస్తాం..

ఫెర్టిలైజర్స్ యజమానుల ఇష్టారాజ్యం - చోద్యం చూస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు..

అధిక ధరలకు యూరియా విక్రయిస్తున్న ఫెర్టిలైజర్ దుకాణాలపై చర్యలు తీసుకోవాలి..

సిపిఐ ఎంఎల్ మాస్ జిల్లా కమిటీ సభ్యులు సాంబశివుడు..





జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

# మహబూబ్‌నగర్

నాగర్‌కర్నూల్ వనపర్తి

జోగులాంబ నారాయణపేట

గురువారం 14 ఆగస్టు 2025 పేజీలు : 10


# మత్తు పదార్థాల వినియోగాన్ని నిర్మూలించాలి

జిల్లాలో మత్తు పదార్థాల బారిన పడకుండా అధికారులు కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ అన్నారు. బుధవారం ఐడీఓసీ సమావేశ హాలులో "మిషన్ పరివర్తన-మత్తు పదార్థాల వినియోగ నిర్మూలన కోసం సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మత్తు పదార్థాల వినియోగం వల్ల వ్యక్తిగత ఆరోగ్యం, ఆలోచనాశక్తి సామర్థ్యాన్ని దెబ్బతీసి ఆరోగ్యానికి హాని కలిగిస్తుందని హెచ్చరించారు.




# జీవితంలో డబ్బు పరపతి కంటే విద్య శాశ్వతం



జీవితంలో డబ్బు,పరపతి ఏదీ శాశ్వతం కాదని, మనం చదివిన చదువే ( విద్యే ) శాశ్వతమని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి అన్నారు. డబ్బు వస్తుంది.. పోతుందని కానీ నేర్చుకున్న విద్య మాత్రం మనతోనే చివరి దాకా ఉంటుందని ఆమె తెలిపారు.నేటి విద్యార్థులే రేపటి తరానికి వారసులు అన్నారు.విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి కష్టపడి చదువుకుని కని పెంచిన తల్లిదండ్రులు, చదువు నేర్పించిన గురువులు, ఉన్న ఊరికి మంచి పేరు తీసుకు రావాలని ఆమె సూచించారు.

# పేదలకు సొంతింటి కల కలగానే మిగిలిపోతుంది!



అమ్మాయిపల్లి గ్రామంలోని పలు దళిత కుటుంబాలను విమర్శించిన బీజేపీ రాష్ట్ర నాయకులు, డిమాండ్

రాష్ట్ర బిజెపి నాయకులు కురువ చిన్న మల్లయ్య

మండల బిజెపి పార్టీ అధ్యక్షులు బొగ్గు కురుమయ్య

ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు కత్తి జానీ

మండల సీనియర్ నాయకులు ఉగ్ర నరసింహ

# వార్డు మెంబర్ కూడా కాని నీవు ఆనంద్ కుమార్ ని విమర్శిస్తావా


కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి
అభివృద్ధిని చూసి ఓరువలేకనే విమర్శలు



**కల్వకుర్తి, ఆగస్టు 13 (ప్రజా జ్యోతి):** వార్డు మెంబర్ కూడా కానీ నీవు ఆనంద్ కుమార్ ని విమర్శిస్తావా అభివృద్ధిని చూసి ఓర్వలేకనే విమర్శలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, అన్నారు. బుధవారం కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నడు ప్రజా సమస్యలపై పోరాడిన దాఖలాలు లేవు కానీ, ప్రజల కోసం నిరంతరం శ్రమించే బృంగి ఆనంద్ కుమార్ ని విమర్శించే స్థాయి మీకు ఉందా అని ప్రశ్నించారు. బిజెపి పార్టీ నాయకులు చావు బతుకుల మధ్యలో ఉండి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న సమయంలో ఆదుకున్న వారిపైన మీరు మాట్లాడడం ఎంతవరకు కరెక్ట్ అని అన్నారు. కల్వకుర్తి పట్టణ ప్రజలు గుర్తుపట్టని వ్యక్తి బిజెపి పార్టీలో చైర్మన్ అభ్యర్థిని చెప్పుకోవడం, విడ్డూరంగా ఉందన్నారు. వార్డు మెంబర్ కూడా కానీ నువ్వు ఆనంద్ కుమార్ ని విమర్శించే స్థాయి మీకు లేదన్నారు. ఎన్నికలలో మీరు ఎక్కడ పోటీ చేస్తారో చెప్పాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని సమయంలో 7 మంది కౌన్సిలర్లు గెలవడం జరిగిందని, మీకు ఒక సీటు వచ్చిన విషయం గుర్తుంచుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల ను కేటాయించిన విషయం లో పార్టీలకతీతంగా బిజెపి నాయకులకు కూడా చోటు కల్పించామని అలాంటి వ్యక్తి పైన మీరు మాట్లాడే హక్కు లేదని మరోసారి ఇలాంటివి పునరావృతం అయితే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి,పుస్తకాల రాహుల్,వెంకట్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు ఎజాస్, గోరేటి శ్రీనివాసులు, మబ్బు రామ రాజు,చిన్న, రవి,చిత్తారి శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రేష్మ, రెహానా, జమ్ముల శ్రీకాంత్, సంతు యాదవ్, శ్యామ్ సుందర్ రెడ్డి,సోఫి,ఆరిఫ్,దాస్య నాయక్, తదితరులు ఉన్నారు.

## ట్రాక్టర్ కింద పడి యువకుడు మృతి





**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఆగస్టు13:** మద్దూరు మండల పరిధిలోని హనుమా నాయక్ తండాకు చెందిన గణేష్(26) అనే యువకుడు ట్రాక్టర్ అదుపుతప్పడంతో తప్పించుకునే ప్రయత్నంలో వెనక్కి టైర్ కింద పడి అక్కడికక్కడే మరణించిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది.స్థానికుల వివరాలు ప్రకారం ఇల్లు నిర్మించే రాయిని హనుమ నాయక్ తండ నుండి నందిపాడు గ్రామానికి తరలిస్తున్న సందర్భంలో పిల్లిగుండు తండా ప్రాంత రోడ్డు గుంతల మయంగా ఉండడంతో ట్రాక్టర్ అదుపుతప్పడం జరిగిందని, ట్రాక్టర్ నడుపుతున్న గణేష్ అనే యువకుడు తప్పించుకునే ప్రయత్నంలో అదే ట్రాక్టర్ యొక్క ట్రాలీ వెనకి టైర్ కింద పడి మరణించడం జరిగిందని తెలిపారు. స్థానికుల సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకొని కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని జిల్లా ఆస్పత్రికి పోస్టుమార్టం కోసం పంపించినట్లు ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపారు

# మైనర్ విద్యార్థులు ద్విచక్ర వాహనాలపై ఇద్దరు ముగ్గురు వెళ్లరాదు

ట్రాఫిక్ నియమ నిబంధనలు ప్రజలందరూ పాటించాలి
జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు
ట్రాఫిక్ సిఐ భగవంతు రెడ్డి



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) ఆగస్టు 13:** స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మైనర్ విద్యార్థులు ద్విచక్ర వాహనాలపై ఇద్దరు ముగ్గురు వెళ్లరాదని జిల్లా ఎస్పీ డి. జానకి ఆదేశాల మేరకు ట్రాఫిక్ సిఐ భగవంతు రెడ్డి బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.15 ఆగస్టు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పట్టణంలో పాఠశాలల విద్యార్థులు, చిన్నారులు వివిధ వేషధారణలతో ర్యాలీలలో పాల్గొని ఆనందంగా వేడుకలను జరుపుకోవాలని అయితే కొంతమంది యువకులు మైనర్ విద్యార్థులు ద్విచక్ర వాహనాలపై ఇద్దరు ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది కూర్చొని కేరింతలు కొడుతూ అధిక శబ్దం చేస్తూ అతివేగంతో అజాగ్రత్తగా వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు అన్నారు. ఇటువంటి ప్రవర్తనతో వారు తమ ప్రాణాలకే కాకుండా ఇతరుల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని ఆయన అన్నారు.ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఇటువంటి నియమావళి ఉల్లంఘన చేసే వారిపై ప్రత్యేక దృష్టి పెట్టి వారిని అదుపులోకి తీసుకుని వారి వాహనాలను సీజ్ చేసి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటున్నాము. తల్లిదండ్రులు తమ పిల్లల వాహన వినియోగంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని అన్నారు.స్వాతంత్ర దినోత్సవాన్ని అందరూ సుఖసంతోషాలతో సురక్షితంగా జరుపుకోవాలి. ట్రాఫిక్ నియమాలను తప్పక పాటించాలి. అజాగ్రత్త ప్రమాదాలను నివారించి మన జిల్లా ప్రమాద రహిత జిల్లాగా నిలిచేలా అందరం కలసి కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## 6బహుజనుల ఆరాధ్య దైవం

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత**

**జగిత్యాల :** బహుజనుల ఆరాధ్య దైవం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అనిజిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత-సురేష్ కొనియాడారు.బుధవారం పట్టణంలోని గొల్లపల్లి బైపాస్ చౌరస్తా లో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా మాజీ మంత్రి, మాజీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రాజేశం గౌడ్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రశేఖర్ గౌడ్, గౌడ సంఘం నాయకులతోజిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ లతో కలిసి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసినివాళులర్పించారు.ఈ సందర్భంగాజిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ మాట్లాడుతూతెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీకగా నిలిచారన్నారు.సబ్బండ వర్గాలకు రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి చరిత్రలో సువర్ణాక్షరాలతో ఎప్పటికీ నిలిచి ఉంటుందని, కుల,మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం దక్కాలనే సమ సమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో ఆనాటి కాలంలోనే పాపన్న గౌడ్ పోరాడడం ఎంతో గొప్ప విషయం అని అన్నారు.17వ శతాబ్దంలోనే బహుజన రాజుగా చరిత్ర పుటల్లో నిలిచిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మనందరికీ ఆదర్శం అన్నారు.375 సంవత్సరాల క్రితమే కుల,మత జాతి విభేదాలు లేకుండా సమ సమాజ స్థాపన కోసం గొప్ప పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడు పాపన్న అని కొనియాడారు.విశ్వకీర్తిని పొందిన పాపన్న గొప్పతనాన్ని స్మరించుకునేందుకు ప్రతి ఏటా వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిందని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**వనపర్తి :** రానున్న 3 రోజులు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని, వాతావరణ శాఖ సూచించిందని, భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుండి బయటికి రాకూడదని, ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్., సూచించారు. ప్రమాద కారణాల దృష్ట్యా లోతట్టు ప్రాంతాలలో నివాసం ఉండే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని అన్నారు. జలాశయాలు చెరువులు, కుంటలను చూడడానికి వెళ్లకూడదని, జలాశయాలు నిండు కుండలా మారి ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉంటుందన్నారు. పొంగి పొర్లుతున్న వాగులను దాటడానికి ప్రయత్నించకూడదని అన్నారు. అత్యవసర సమయంలో డైల్ 100 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712656739 ను సంప్రదించవ లసిందిగా సూచించారు. జిల్లా పోలీసు అధికారులు 24×7 అనుబాటులో ఉండి అప్రమత్తంగా ఉండాలని, చెరువులు కుంటలకు చూడటానికి ఎవ్వరూ వెళ్ళకుండా ప్రమాద సూచిక బోర్డ్ లను ఏర్పాటు చేసే విధంగా చూడాలన్నారు. ఎస్సైలు ప్రత్యేకంగా తమ తమ ఏరియాలో ఉన్న చెరువులు కుంటలను సందర్శించి, ప్రమాద అంచున ఉన్న ఆనకట్టల సమాచారం అందించాలని ఎస్పీ అన్నారు. ?

# పేద ప్రజల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నాం

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**మహబూబ్ నగర్ ఆగస్టు 13 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** పేద ప్రజల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మహబూబ్ నగర్ నగరం లోని శిల్పారామం లో మహబూబ్ నగర్ నగరానికి చెందిన 3340 మంది లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. అంతకుముందు ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు కూడా పేద ప్రజలకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వలేదని ఆయన ఆరోపించారు. భారత దేశం లో ఎక్కడా లేని విధంగా కేవలం మన తెలంగాణా రాష్ట్రం లోనే రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని ఆయన గుర్తు చేశారు. పేద ప్రజలు గతంలో మాదిరిగా సన్న బియ్యం కొనాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వం అంటేనే సంక్షేమం అనే విధంగా రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రజా ప్రభుత్వ పాలన ఉందన్నారు. ఇదే వేదికపై 1500 ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పత్రాలను లబ్ధిదారులకు అందించామని ఆయన చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆడ బిడ్డలు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం కల్పించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ. నర్సింహారెడ్డి,



ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, వినోద్ కుమార్, డిసిసి ఉపాధ్యక్షులు సత్తూరు చంద్రకుమార్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్, మారే పల్లి సురేందర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులు, దివ్యాంగుల అర్జీలను సత్వరం పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

**మహబూబ్ నగర్ ఆగస్టు 13 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** వృద్ధులు, దివ్యాంగుల సమస్యలను జాప్యం చేయకుండా సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. స్థానిక అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో ప్రతి నెల మొదటి బుధవారం జరిగే వృద్ధుల, దివ్యాంగుల ప్రజావాణి కార్యక్రమం కొన్ని అనివార్య కారణాల వలన రెండో బుధవారం జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. 19 మంది ఫిర్యాదులను స్వీకరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెలా మొదటి బుధవారం అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో జరిగే ఈ కార్యక్రమంలో తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని సంబంధింత అధికారులతో సమస్యలు తప్పక పరిష్కారమవుతాయని కలెక్టర్ భరోసా కల్పించారు. ఈ సందర్భంగా వృద్ధులు, దివ్యాంగులు వివిధ సమస్యలపై అర్జీలను కలెక్టర్ కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో



జిల్లా సంక్షేమ అధికారిణి జరీనా బేగం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. కృష్ణ, డి. ఆర్. డి .ఏ అదనపు శారద, గృహ నిర్మాణ శాఖ పి డి. వైద్యం భాస్కర్, అర్బన్ సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మద్దిమడుగు ఆలయంలో మౌలిక కల్పనకు కృషి

**ఎమ్మెల్యే వంశీకృష్ణ దేవస్థాన ఆవరణలో పబ్లిక్ టాయిలెట్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే**



**అచ్చంపేట ఆగస్ట్ 13( ప్రజా జ్యోతి)** పదరా మండలంలోని స్వయంభుగా వెలసిన మద్దిమడుగు అంజనేయ స్వామి ఆలయంలో మౌలిక వసతులకు కృషి చేస్తానని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. బుధవారం మద్దిమడుగు గ్రామంలో శ్రీశ్రీశ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవస్థానాన్ని దర్శించుకొవాటానికి వస్తున్న భక్తులకు టాయిలెట్స్ సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న, విషయం తెలుసుకొని వెంటనే అక్కడ నూతన సులాబ్ కాంప్లెక్స్, టాయిలెట్స్ కం బాత్ రూమ్స్ టమరుగు దొడ్లుకు నిర్మించి ఈరోజు వాటిని రిబ్బన్ కట్ చేసి మద్దిమడుగు ఆలయ చైర్మన్ రాములు నాయక్, అర్చకులు నాయకులతో కలిసి ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ స్వయంభుగా వెలసిన మద్దిమడుగు ఆలయంలో తమ వంతుగా భక్తుల సౌకర్యార్థంఅన్ని ఏర్పాట్ల కల్పనకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ అధికారులు అర్చకులు, పదరా మండల నాయకులు తదితరులు ఉన్నారు

## రైతులందరికీ యూరియా పంపిణీ చేయాలి

**: కలెక్టర్ విజయేందిర బోయి**



**మహబూబ్ నగర్ ఆగస్టు 13 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** జిల్లా కేంద్రంలోని డి.సి.ఎం.ఎస్, మన గ్రోమోర్ సెంటర్ లను బుధవారం కలెక్టర్ విజయేందిర బోయి తనిఖీ చేశారు. రిజిస్టర్లను తనిఖీ చేసి, యూరియా లభ్యత, పంపిణీ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యూరియా అందరి రైతులకు అందేటట్లు చూడాలని ఎమ్మార్పీ కి మించి అమ్మిన వారిపై చర్యలు ఉంటాయని చెప్పారు. అలాగే వారు అక్కడ ఉన్న రైతులతో మాట్లాడారు. వారి వెంట జిల్లా వ్యవసాయ అధికారి బి.వెంకటేష్, మండల వ్యవసాయ అధికారి పి. శ్రీనివాసులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ కు అలవాటు పడితే జీవితం నాశనం అవుతుంది

**: జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**



**మహబూబ్ నగర్ ఆగస్టు 13 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** విద్యార్థిని, విద్యార్థులు డ్రగ్స్ కు అలవాటు పడితే జీవితం నాశనం అవుతుందని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. బుధవారం ఎం.వి.ఎస్ కళాశాలలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా విద్యార్థిని, విద్యార్థులచే మొదట వేల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు. డ్రగ్స్ కు అలవాటు పడితే అందులోనుంచి బయటికి రావడం చాలా సమయం పడుతుందని అన్నారు. కళాశాలల్లో మాదక ద్రవ్యాల నిరోధక కమిటీలు చురుగ్గా పని చేయాలని అన్నారు విద్యార్థులు లక్ష్యం నిర్దేశించుకుని తమకు ఇష్టమైన రంగంలో ఉన్నత స్థానంలో నిలవాలని, ఇందుకు బాగా కష్టపడి చదవాలని అన్నారు. విద్యార్థులు బయట ప్రపంచంలో చెడు అలవాట్లకు డ్రగ్స్ కు అలవాటు పడకుండా దూరంగా ఉండాలని అన్నారు. చదువుపై దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఇలా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి జరీనా బేగం, ఎం.వి.ఎస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. పద్మావతి, ఎన్.సి.సి., ఎన్ ఎస్.ఎస్, కళాశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# మత్తు పదార్థాల వినియోగాన్ని నిర్మూలించాలి





జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

**గద్వాల ఆగస్టు13(ప్రజా జ్యోతి ప్రతినిధి):**జిల్లాలో మత్తు పదార్థాల బారిన పడకుండా అధికారులు కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ అన్నారు. బుధవారం ఐడీఓసీ సమావేశ హాలులో "మిషన్ పరివర్తన-మత్తు పదార్థాల వినియోగ నిర్మూలన కోసం సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మత్తు పదార్థాల వినియోగం వల్ల వ్యక్తిగత ఆరోగ్యం, ఆలోచనాశక్తి సామర్థ్యాన్ని దెబ్బతీసి ఆరోగ్యానికి హాని కలిగిస్తుందని హెచ్చరించారు. మాదకద్రవ్యాల క్రయవిక్రయాలు గుర్తిస్తే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని, అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ సమస్య గ్రామీణ ప్రాంతాల వరకు వ్యాప్తి చెందుతున్నందున ,గ్రామీణ యువకులు బానిసత్వానికి గురి కాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పిల్లల్లో ప్రవర్తనలో మార్పులు గమనించిన వెంటనే కౌన్సిలింగ్ అందించాలన్నారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏ టి సి)ప్రాముఖ్యతను వివరిస్తూ, యువతకు ఆధునిక సాంకేతిక విద్య ,నైపుణ్య శిక్షణ అందించడంలో ఈ కేంద్రాలు కీలకమని తెలిపారు .సి.యెన్.ఎస్ మెషిన్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికిల్ ఇండస్ట్రియల్ రోబోటిక్స్,డిజిటల్ మాన్యుఫాక్చరింగ్, ఇంజనీరింగ్ డిజైన్, ఆటోమేషన్ వంటి దీర్ఘకాలిక,స్వల్పకాలిక కోర్సులు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా అందిస్తున్నట్లు తెలిపారు.ఈ ఏడాది మన గద్వాల్ జిల్లాలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటు చేయబడుతుందని, దీని ద్వారా యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సునంద,జిల్లా ఉపాధి కల్పన అధికారి ప్రియాంక, ఎల్డియం శ్రీనివాస రావు,డీపీఆరో ఆరీఫుద్దీన్,పౌర సరఫరాల శాఖ జనరల్ మేనేజర్ విమల, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదిగితే కుటుంబం సమాజం అభివృద్ధి చెందుతుంది:

జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు




**గద్వాల ఆగస్టు13(ప్రజా జ్యోతి ప్రతినిధి):**మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం మహిళను స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా చేర్చాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు అధికారులను ఆదేశించారు.బుధవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో నూతన స్వయం సహాయక సంఘాల ఏర్పాటు కోసం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం మహిళల పేరిట అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని,వీటి ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంబన సాధించడానికి అవకాశాలు కలుగుతున్నాయని తెలిపారు.మహిళలు ఆర్థికంగా ఎదిగితే కుటుంబం,సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.కిశోర బాలికలు,దివ్యాంగులు,వృద్ధులను మహిళా సంఘాల్లో చేర్చే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు.అర్హత కలిగిన ప్రతి మహిళను సంఘాల్లో చేర్చే బాధ్యత ఏపీఎంలు,సీసీలపై ఉందని,ప్రతి అర్హురాలిని సభ్యురాలిగా చేర్చేలా సమన్వయంతో కృషి చేయాలని ఆదేశించారు.స్వయం సహాయక సంఘాలలో సభ్యత్వం ద్వారా లభించే ప్రయోజనాలపై మహిళలకు అవగాహన కల్పించాలని సూచించారు.గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో మహిళా సంఘాలు భద్రత, సామాజిక గుర్తింపుతో పాటు ఆర్థిక స్థిరత్వాన్ని అందిస్తున్నాయని వివరించారు.గ్రామ స్థాయిలో ఇటుకల తయారీ,సెంటరింగ్ వర్క్స్ వంటి గ్రౌండ్ యూనిట్లను ఏర్పాటు చేసి కుటుంబ ఆదాయాన్ని పెంచుకునే అవకాశాన్ని మహిళలకు కలిపిస్తామని తెలిపారు. గ్రామ స్థాయిలో మహిళా సంఘాలు నెలకు రెండు సార్లు సమావేశాలు నిర్వహించి, సభ్యుల ఆర్థిక,సామాజిక అభివృద్ధి కోసం కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు.ఇందిరమ్మ ఇళ్లు పథకం కింద ఇళ్ల పట్టాలు మహిళల పేర్లపైనే మంజూరు అవుతాయని ఆయన వివరించారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు విడతల వారీగా అందజేయ బడతాయని తెలిపారు.నిర్మాణానికి అవసరమైన నిధుల కొరత ఉంటే మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకొని ఇల్లు పూర్తి చేసుకోవచ్చని సూచించారు. బ్యాంకర్లు అన్ని పథకాల అమలు,మహిళలకు రుణ సదుపాయాల కల్పనలో పూర్తి సహకారం అందిస్తారని తెలిపారు.ప్రభుత్వం అందించే లబ్ధులు, పథకాలపై వచ్చే సమాచారాన్ని నమ్మదగిన మార్గాల ద్వారానే పొందాలని,అనధికారిక ఆన్‌లైన్ లింకులు, మోసాలకు లోనవకూడదని మహిళలకు సూచించారు.మహిళా సంఘాల ద్వారా ఆర్థిక సాయం,రుణాలు,శిక్షణ,పథకాల అమలు వంటి అన్ని అంశాల్లో పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎల్డియం శ్రీనివాస రావు,జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు ప్రభావతి, జిల్లా సంక్షేమ అధికారి సునంద,జి.యం ఇండస్ట్రీస్ రామ లింగేశ్వర్ గౌడ్,అడిషన్ డి.ఆర్.డి.ఓ శ్రీనివాసులు ఏపియంలు సిసిలు తదితరులు పాల్గొన్నారు.

## 7వ రోజుకు చేరిన భూ నిర్వసితుల రిలే నిరాహార దీక్ష

- భూములు కోల్పోతున్న రైతులకు తన పూర్తి మద్దతు ఉంటుందని హామీ

- జిల్లా బీజేపీ సీనియర్ నాయకులు కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్



**దామరగిద్ద ఆగస్టు13 (ప్రజాజ్యోతి):** దామరగిద్ద మండలంలోని కానుకుర్తి గ్రామంలో నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా కానుకుర్తిలో భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష బుధవారం 7వ రోజుకు చేరుకున్నది. భూ నిర్వాసితులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలో నారాయణపేట జిల్లా బీజేపీ సీనియర్ నాయకులు కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ పాల్గొని భూములు కోల్పోతున్న రైతులకు తన పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ భూ నిర్వాసితుల నుండి బలవంతపు భూసేకరణ ఆపాలన్నారు. రైతులకు న్యాయమైన పరిహారంతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగ అవకాశం వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాని కోరారు. ఈ ఇట్టి కార్యక్రమంలో బీజేపీ నాయకులు ప్రతిపక్ష నాయకులు భూ నిర్వాసితులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో నిర్లక్ష్యం వహించిన ఉపాధ్యాయుడు రవిచందర్‌ను సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



**గద్వాల ఆగస్టు13(ప్రజా జ్యోతి ప్రతినిధి):**జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలంలోని చిన్నధన్వాడ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న పి.రవిచందర్‌ను జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ సస్పెండ్ ఉత్తర్వులు జారీ చేశారు .విధుల్లో నిర్లక్ష్యం, పాఠశాల సమయాల్లో మద్యం సేవించడం ,విద్యార్థులపై దురుసుగా ప్రవర్తించడం వంటి తీవ్రమైన ఆరోపణలు నిర్ధారణ కావడంతో సస్పెండ్ చేయడం జరిగిందని తెలిపారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు పిల్లలకు విద్యతో పాటు మంచి విలువలను నేర్పించాల్సిన వారే నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల అసహనం వ్యక్తపరిచారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో అత్యంత కీలక బాధ్యత ఉపాధ్యాయుల దేనని, అలాంటి వారు విధుల్లో నిర్లక్ష్యం పాఠశాలలో మద్యం సేవించడం విద్యార్థులతో దురుసుగా ప్రవర్తించడం వంటి చర్యలకు పాల్పడేవారి పై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు ఉపాధ్యాయులు తన వృత్తి పట్ల అంకితభావంతో పనిచేసి విద్యార్థులకు మంచి విద్యాబుద్ధులు నేర్పించి భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే విధంగా తమ విధులను నిర్వర్తించాలేని ఆకాంక్షించారు.

# జీవితంలో డబ్బు,పరపతి కంటే విద్య శాశ్వతం



అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్,ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఆగస్టు13**:జీవితంలో డబ్బు,పరపతి ఏదీ శాశ్వతం కాదని, మనం చదివిన చదువే ( విద్యే ) శాశ్వతమని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి అన్నారు. డబ్బు వస్తుంది.. పోతుందని కానీ నేర్చుకున్న విద్య మాత్రం మనతోనే చివరి దాకా ఉంటుందని ఆమె తెలిపారు.నేటి విద్యార్థులే రేపటి తరానికి వారసులు అన్నారు.విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి కష్టపడి చదువుకుని కని పెంచిన తల్లిదండ్రులు, చదువు నేర్పించిన గురువులు, ఉన్న ఊరికి మంచి పేరు తీసుకు రావాలని ఆమె సూచించారు. నారాయణపేట, మహబూబ్ నగర్ సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో భగవాన్ శ్రీ సత్య సాయి శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని అంజనా గార్డెన్ లో బుధవారం కళాశాల విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, నిస్వార్థ సేవ అనే అంశాలపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా అరుదు అని, ఇలాంటి కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. యూత్ ఇన్ ఫ్యూచర్ ఆఫ్ ది కంట్రీ అని వ్యాఖ్యానించారు. కార్యక్రమానికి ఎక్కువ సంఖ్యలో ఆడపిల్లలు రావడం తనకు ఆనందంగా ఉందన్నారు. జనాభా నిష్పత్తిలో ఆడపిల్లల సంఖ్య పెరుగుతుందన్నారు. విద్యార్థి దశలో ఏం జరిగినా వారిదే బాధ్యత అన్నారు. మన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి డ్రగ్స్ నిషేధంపై ప్రత్యేక దృష్టి సారించారని చెప్పారు. విద్యార్థులు టీనేజ్ ను ఒక పరిమితి లో ఎంజాయ్ చేయాలని, హద్దు దాట వద్దని ఆమె సూచించారు. విద్యార్హత ను బట్టి ఉద్యోగాలు వస్తాయని, అలా అని ఉద్యోగమే జీవితం కాదని, సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికి కష్టాలు ఉంటాయన్నారు. తాను ఎమ్మెల్యే గా గెలిచిన తర్వాతనే పీజీ పూర్తి చేశానని, ఎమ్మెల్యే అయ్యానని చదువు ను వదిలి పెట్ట లేదన్నారు. ఎమ్మెల్యే అయిన కొత్తలో చాలా మంది నేను( ఎమ్మెల్యే ) హైదరాబాద్ లోనే ఉంటుందని కామెంట్ చేశారని, కానీ పరీక్షల సమయంలో మాత్రమే హైదరాబాద్ లో ఉన్నానని, మిగతా రోజుల్లో ప్రజా సేవలోనే నిమగ్నమయ్యానని తెలిపారు. గత నవంబర్ లో పరీక్షల కోసం చదివితే ఒక్క ముక్క అర్థం కాలేదని, పుస్తకం తీస్తే నే ఒక రకమైన భయం తనను వెంటాడిందని అయినా అలాగే ఏడుస్తూ.. నవ్వుతూ చదివాను అని ఎమ్మెల్యే చెప్పారు. ఎమ్మెల్యేగా ఉన్నా ... ఏమైనా చేయవచ్చు అని తాను అనుకోలేదన్నారు. అయితే జీవితంలో ఇప్పటి దాకా ఏ పరీక్ష లో ఫెయిల్ కాలేదని, కానీ ఎమ్మెల్యే అయ్యాక రాసిన పీజీ పరీక్షల్లో కేవలం 5 మార్కుల తేడాతో ఫెయిల్ అయ్యానని, మళ్ళీ మే నెలలో పరీక్ష రాసి జూన్ లో పాస్ అయ్యాను అని ఆమె తెలిపారు. ఫెయిల్ అయితే ఫీల్ కావొద్దని ఆమె విద్యార్థులకు సూచించారు. కానీ ప్రస్తుతం విద్యార్థులు ఫెయిల్ అయితే పూర్తిగా డిప్రెషన్ కు లోనవుతున్నారని, అలా కాకుండా ఆత్మవిశ్వాసం, ఆత్మస్థైర్యంతో ఉండాలన్నారు. తానూ నారాయణ పేట ఆడబిడ్డనే అని ఇక్కడి వాళ్ళలాగే తనకు గట్టి తనం ఉందని చమత్కరించారు. రాజకీయాలు రాజకీయాలే అని, చదువు చదువే అన్నారు. చదువులో రాణిస్తే ఉండే సంతృప్తి వేరు అన్నారు. నేటి విద్యార్థుల చదువు వల్లే నారాయణపేట ప్రాంతానికి పేరు వస్తుందని, అందరూ కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమె కోరారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ.. విద్యార్థులకు ఉపయోగ పడే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం, కార్యక్రమానికి ఇంత పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరు కావడం సంతోషంగా ఉందని చెప్పారు. లైఫ్ స్కిల్, లైఫ్ గైడెన్స్ పై జరిగే ఈ కార్యక్రమానికి చెన్నై, ముంబై, హైదరాబాద్ నుంచి పేరు గాంచిన స్పీకర్లను ఆహ్వానించడంపై ఆమె నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. ఇంత మంచి నిష్ణాతులతో నారాయణ పేటలో వేల సంఖ్యలో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం పై అవగాహన కార్యక్రమం జరగడం జిల్లా కలెక్టర్ గా తనకు ఎంతో గొప్పగా ఉందని అభిప్రాయ పడ్డారు. విద్యార్థులకు ఎలాంటి స్కిల్స్ అవసరం? ఏం చేస్తే విజయం సాధిస్తారో తెలియ జేసే ఇలాంటి కార్యక్రమాలతో విద్యార్థులు స్ఫూర్తి పొందాలని కలెక్టర్ సూచించారు. అనంతరం మనస్తత్వ వేత్త, ప్రొఫెషనల్ కార్పొరేట్ ట్రైనర్, మోటివేషనల్ స్పీకర్ మల్లేష్ గంటన్నర పాటు చదువు, తల్లిదండ్రులు, పుట్టిన ఊరు,దేశభక్తి, వ్యక్తిత్వ వికాసం, నిస్వార్థ సేవ గురించి విద్యార్థులకు చెప్పిన విషయాలు, తెర పై చూపించిన అబ్దుల్ కలాం జీవిత చరిత్ర, వివిధ రంగాల్లో పేరు గాంచిన మహిళా మణుల విజయాల దృశ్యాలు విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.వారిలో స్ఫూర్తిని నింపాయి. ఈ కార్యక్రమంలో చెన్నైకి చెందిన శౌర్య చక్ర అవార్డు గ్రహీత వెంబు శంకర్, ముంబై కి చెందిన ప్రముఖ గాయకుడు సాయిరాం అయ్యర్, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, నారాయణపేట సత్యసాయి సేవా సమితి జిల్లా అధ్యక్షుడు చిట్టెం మాధవ రెడ్డి, మహబూబ్ నగర్ సత్య సాయి సేవా సమితి అధ్యక్షుడు, ఆ సేవా సమితి మిగతా సభ్యులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డ పెండ్లికి ఆర్థిక సాయం అందించిన అభిమన్యు రెడ్డి



రాజాపూర్ మండలంలోని రంగారెడ్డిగూడ గ్రామానికి చెందిన కీ"శే బైరమోని శ్రీను కూతురు ప్రశాంతి వివాహానికి 10,000/- రూపాయల ఆర్థిక సహాయం అందించిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి ఈ కార్యక్రమంలో ప్రశాంత్ రెడ్డి, శ్రీను, యాదగిరి, బైరమోని రమేష్, బైరమోని నర్సింహులు, బైరమోని ఆంజనేయులు. గ్రామస్తులు బీఆర్ఎస్ నాయకులు, యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో అనుకలి, శివరాముడు, శివలీల దంపతులు,పాల్గొన్న-



**చిన్నంబావి మండలం (ప్రజాజ్యోతి) ఆగస్టు 13** చిన్నంబావి, ఆగస్టు 13: పెద్ద దగడ గ్రామంలోని బుధవారం జరిగిన చెన్నమోని కుటుంబ వివాహ మహోత్సవం. వేడుకలో పాల్గొన్న,అనుకలి శివరాముడు, శివలీల దంపతులు వివాహానికి హాజరై, నూతన వధూవరులను మీ సేవ.పరశురాముడు పల్లవి (నిరీష) ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఏ.శివరాముడు మాట్లాడుతూ, "వివాహం ప్రతి మనిషి జీవితంలో ప్రత్యేకమైన ఘట్టం. కొత్త జీవితాన్ని ఆరంభించే ఈ సందర్భంలో ఆనందాన్ని పంచుకోవడం ఒక పెద్ద సంతోషం" అని పేర్కొన్నారు. వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులకు శు భాకాంక్షలు తెలిపారు

## ఒకేషనల్ విద్యార్థులకు అప్రెంటిష్ ఫీజు తగ్గించండి



**గద్వాల (ప్రజా జ్యోతి) ఆగస్టు 13:** జోగులాంబ గద్వాల జిల్లాలో ఒకేషనల్ విద్యార్థులు తమ కోర్స్ పూర్తి అయ్యాక చేసే అప్రెంటిష్ ఎంట్రీ ఫీజు తగ్గించాలని సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ తెలిపారు.ఒకేషనల్ విద్యార్థులు అప్రెంటిష్ ఫీజు 3000 చెల్లించలేర ని ఇంతకు ముందు ఉన్న ఫీజు 1000 మాత్రమే సాధారణ ఫీజు మాత్రమే తీసుకోవాలి అని. ఒకేషనల్ విద్యను అభ్యసించేది పేద విద్యార్థులు అని సెలవుల్లో పని చేసుకొని చదువును కొనసాగించే విద్యార్థులు అని అలాంటి వారికి ఎక్కువ ఫీజు పెట్టడం దారుణంగా ఉందన్నారు, ఆర్థిక ఇబ్బందిలో చదువును నెట్టుకొస్తున్న వీరికి ఎక్కువ ఫీజుతో విద్యార్థులు కట్టలేని స్థితి లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ ఈ విషయమై సూపరిండెంట్ డాక్టర్ పి.ఇందిరా ను కలిసి వినతి పత్రం సమర్పించారు.

## చిన్న పిల్లల 108 అంబులెన్సు ఆకస్మిక తనిఖీ



**అచ్చంపేట ఆగస్టు 13 (ప్రజా జ్యోతి)** నాగర్ కర్నూల్ జిల్లా అచంపేట్ హాస్పిటల్ కేంద్రం లో చిన్న పిల్లల 108 అంబులెన్సు జిల్లా మేనేజర్ శ్రీను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంబులెన్సు లోని వైద్య పరికరాలు, మందులు మరియు సిబ్బంది పనితీరును అయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో 24 గంటలు ఉండే ఈ అంబులెన్సు నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అయన కోరారు. అవసరమైతే నాగర్ కర్నూల్, అచంపేట్ నుండి హైదరాబాద్ వంటి దూర ప్రాంతాలకు కూడా ఉచితంగా తరలిస్తామని చెప్పారు. ఈ తనఖీ కార్యక్రమంలో అంబులెన్సు సిబ్బంది శివరాజ్, ఇబ్రహీం పాల్గొన్నారు

# సీపీఆర్ చేస్తే నిండు జీవితాన్ని కాపాడవచ్చు

- సీపీఆర్‌పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి
- జిల్లా ప్రజా సంబంధాల అధికారి సీతారాం నాయక్, జిల్లా సి.పి.ఆర్. ఇన్స్పెక్టర్ డా. మంజుల




**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 13 (ప్రజా జ్యోతి):** సీపీఆర్‌పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని జిల్లా ప్రజా సంబంధాల అధికారి సీతారాం నాయక్, జిల్లా సి.పి.ఆర్. ఇన్స్పెక్టర్ డా. మంజుల పేర్కొన్నారు. బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఐ డి ఓ సి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశాల మేరకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. అల్లే శ్రీనివాసులు సూచనలతో జిల్లా ప్రజా సంబంధాల అధికారి సీతారాం నాయక్ ఆధ్వర్యంలో పత్రిక విలేకరులకు సీపీఆర్ (హృదయ-శ్వాస పునరుద్ధరణ) పై అవగాహన శిక్షణ సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా సంబంధాల అధికారి సీతారాం నాయక్, జిల్లా సి.పి.ఆర్. ఇన్స్పెక్టర్ డా. మంజుల హాజరై వారు మాట్లాడుతూ గుండెపోటు వచ్చిన వ్యక్తికి తక్షణమే ప్రథమ చికిత్స అందించడం వల్ల వారి ప్రాణాలు కాపాడవచ్చని పేర్కొన్నారు. ఆకస్మికంగా గుండెపోటుతో కుప్పకూలితే వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చి వాహనం వచ్చే వరకు సీపీఆర్ చేస్తే నిండు జీవితాన్ని కాపాడిన వారమవుతామనీ సూచించారు. సీపీఆర్ చేసే విధానంపై విలేకరులకు అవగాహన కల్పించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను జిల్లాలోని వివిధ మండలాల్లో ప్రజలకు చేరవేయడంలో, పత్రికా విలేకరులు తమ వృత్తి ద్వారా సహకరించాలని జిల్లా ఎన్సిడి ప్రోగ్రాం అధికారి అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డా. రామచంద్ర రావు, నోడల్ అధికారి డా. రియా శ్రీ, జిల్లాలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిపై జాతీయ జెండా రెపరెపలాడాలి

తిరంగా ర్యాలీ జిల్లా కన్వీనర్ ధన్నోజు నరేష్ చారి




**కల్వకుర్తి,ఆగస్టు 13 (ప్రజా జ్యోతి):** ప్రతి ఇంటిపై జాతీయ జెండా రెపరెపలాడాలని తిరంగా ర్యాలీ జిల్లా కన్వీనర్ నరేష్ చారి అన్నారు. బుధవారం నాడు కల్వకుర్తి పట్టణంలో బిజెపి పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబీదేవ్ ఆధ్వర్యంలో తిరంగార్యాలీ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగర్ కర్నూల్ జిల్లా తిరంగార్యాలీ కన్వీనర్ ధన్నోజు నరేష్ చారి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ భారతదేశంలోని భారతీయులందరినీ కులమతాలకు, అతీతంగా ఒకే తాటిపై నిలబడేలా సంకల్పం చేశారు. భారతదేశంలోని ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగరవేయాలని ప్రతి భారతీయుడు భారతదేశ ఔన్నత్యాన్ని గొప్పతనాన్ని ప్రపంచ దేశాలకు తెలియజేయాలన్నారు.దేశ ప్రజలందరూ సంఘటితంగా ఐక్యంగా ఉన్నప్పుడే భారతదేశం ప్రపంచంలో విశ్వ గురువుగా నిలుస్తుందని దేశ ప్రజలకు వారు సూచించారు.. దేశమంటే మట్టి కాదు దేశమంటే మనుషులు అని ఒక నినాదం ప్రతి భారతీయుని లోపల వచ్చినప్పుడే ఈ దేశం సుసంపన్నం అవుతుందని అలాగే ఈ దేశానికి రక్షణగా ఉంటున్న సైనికులకు ఈ దేశానికి వెన్నెముక ఉంటున్న రక్షణ శాఖకు మనమందరం కూడా వెన్నంటే ఉండాలని వారు కోరారు.నేటి యువతరం అంతా దేశానికి సేవ చేయడంలో ముందు వరుసలో ఉండాలని అలాగే దేశంలోని రైతన్నలకు అండగా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మొగిలి దుర్గాప్రసాద్, సూర్య కృష్ణ గౌడ్,నీరుకంటి రాఘవేందర్ గౌడ్,నరెడ్ల శేఖర్ రెడ్డి, బోడ నర్సింహా,పాలకూర్ల రవిగౌడ్,జిల్లా కౌన్సిల్ మెంబర్ బృంగివివేకానంద,కొల్లూరి శ్రీధర్, అభిగౌడ్,నరేష్ గౌడ్,నాపశివ, శివాజీ, లక్ష్మి నరసింహ, వాకిటి శ్రీకాంత్,ఏబీవీపీ నాయకులు ప్రశాంత్ యాదవ్,కాలేజీ విద్యార్థిని విద్యార్థులు, విద్యార్థి సంఘాలు కార్యాకర్తలు నాయకులు పాల్గొన్నారు...

# భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని లచిన్నంబావి మండల ఎస్ ఐ. జగన్ మోహన్ విజ్ఞప్తి

రాబోయే రెండు మూడు రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు వస్తున్న నేపథ్యంలో చిన్నంబాయి మండల ప్రజల అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు ఇప్పటికే ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారని కొంతమంది తెలిసిన తెలువక విద్యుత్ వైర్లు స్తంభాల కింద ఉండకూడదని విజ్ఞప్తి చేశారు




**చిన్నంబావి, ఆగస్టు 13: (ప్రజాజ్యోతి)** మండలంలో భారీ వర్షాల నేపథ్యంలో గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చిన్నంబాయి మండల ఎస్సై, జగన్ మోహన్ సూచించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో తక్కువ ప్రాంతాలు, చెరువులు, వాగులు పొంగిపొర్లే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. వర్షాల సమయంలో పిల్లలు, వృద్ధులు, పశువులు నీటి ముంపు ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయకుండా, అవసరమైతే గ్రామ పెద్దల సలహా తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఏవైనా అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు వెంటనే పోలీసులకు లేదా స్థానిక అధికారులకు సమాచారం అందించాలని ఎస్సై జగన్మోహన్ అన్నారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులు కాపాడడం అందరి బాధ్యత అని గుర్తు చేస్తూ, ప్రభుత్వం అందజేస్తున్న హెచ్చరికలు, సూచనలను పాటించాలని ఆయన కోరారు.

## మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించిన ప్రిన్సిపాల్




**పెబ్బేరు ఆగస్టు13 ( ప్రజా జ్యోతి)** మాదకద్రవ్యాలు అంటే మత్తు పదార్థాలు, సిగరెట్ ఆల్కహాల్ గంజాయి , బ్రౌన్ షుగర్, ఓపియం ,డెమోరాల్ మొదలైనవి మత్తుగా గమ్మత్తుగా మనిషిని ఇచ్చి చేస్తాయని వీటి జోలికి ఎవరు వెళ్లకూడదని, చెడు అలవాళ్ళకు బానిస కాకూడదని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ఓబుల్ రెడ్డి విద్యార్థులు తెలియజేశారు. కళాశాల డ్రగ్స్ ట్రైనర్ పొలిటికల్ సైన్స్ అధ్యాపకుడు సి కృష్ణయ్య మాట్లాడుతూ, ఒక టీనేజర్ గాని ఒక యూత్ గాని, విద్యార్థులు గాని, సరదా కనో , పార్టీల వలన, ఫంక్షన్ల వలన, పని ఒత్తిడిల వలన, లేదా ఎక్స్పరిమెంట్ మేడ్ చేద్దామని, అలా డ్రగ్స్ కు ఎడిట్ అయితే, జీవితం మొత్తం బానిసై, నిద్ర పట్టకపోవడం, జ్ఞాపకశక్తి తగ్గిపోవడం, వణుకు, గుండె దడ, జుట్టు రాలిపోవడం, శరీరం పాడిబారిపోవడం జరిగి, అసలైన ఆనందాన్ని విలువైన జీవిత సమయాన్ని కోల్పోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ ఓబుల్ రెడ్డి, అధ్యాపకులు కృష్ణకుమారి, సి కృష్ణయ్య, జ్ఞానేశ్వర్ రెడ్డి, నవీన్ కుమార్, వెంకటలక్ష్మి, శిల్ప, ఈశ్వర్, బోధ నేతర సిబ్బంది, కర్ణాకర్, వెంకటేష్, విమలాదేవి, మద్దిలేటి, వేణు, మరియు విద్యార్థులు, డిగ్రీ కళాశాల సిబ్బంది పాల్గొనడం జరిగింది

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**పెబ్బేరు ఆగస్టు 13 (ప్రజా జ్యోతి)** మండల నికి సంబంధించిన సీఎం సహాయ నిధి కోసం రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి గారిని సంప్రదించగా వారి ప్రత్యేక చొరవతో బాధితులందరికీ సీఎం సహాయనిది చెక్కులను వారికి అందించడం జరిగింది. వారి ఆదేశాల మేరకు ఈరోజు వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ గారు, పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు 17 మంది బాధితులకు 337500/-రూ విలువైన చెక్కుల ను బాధితులకు, బాధిత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంపురం సహదేవుడు,పెద్దమందడి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెంటన్న యాదవ్, మాజీ ఎంపిటిసి సభ్యులు మన్యం,కృపాకర్ రెడ్డి, విజయ్ గౌడ్, పాతపల్లి చంద్రశేఖర్, ఎల్లస్వామి నాయుడు, నవీన్ గౌడ్, రాజు నాయక్,యూత్ కాంగ్రెస్ నాయకులు రాగి అక్షయ్ కుమార్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ , ఎండి ఇర్ఫాన్ జిల్లా ప్రధాన కార్యదర్శి, రోహిత్ ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షులు, పి అనిల్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి ఆరీఫ్,శివ కూమార్ ,శాఖాపురం తిరుపతయ్య,అయ్యవారిపల్లి కురుమూర్తి, బొట్టు శ్రీను,శ్రీనివాస్ రెడ్డి, రామాంజనేయులు రాఘవేంద్ర, తదితరులు పాల్గొన్నారు,

# పురోహిత దంపతుల పుణ్య కార్యం..

లక్ష్మీ పల్లి పాఠశాలకు మ్యాట్ ల బహుకరణ..

**దేవరకద్ర ఆగస్టు 13 ప్రజాజ్యోతి** భారత 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు తమ వంతుగా సహకారం అందించాలనే సంకల్పంతో ప్రముఖ పురోహితులు మఠం మహేష్ కుమార్ , సుస్వాని దంపతులు పుణ్య కార్యం చేశారు. దేవరకద్ర మండల పరిధిలోని బుధవారం లక్ష్మీ పల్లి ప్రాథమిక పాఠశాల కు మ్యాట్ లను బహుకరించి తమ ఉదారతను చాటుకున్నారు. పాఠశాల ఉపాధ్యాయులు పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లయన్ అశ్విని చంద్రశేఖర్ అభ్యర్థన మేరకు హన్వాడ మండలం పెద్దదర్పల్లి లోని శ్రీ ఈశ్వరాజనేయ స్వామి దేవాలయం పురోహితులు , టంకర గ్రామస్తులు మఠం మహేష్ కుమార్, సుస్వాని దంపతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ స్వంత ఖర్చుతో విద్యార్థులు కూర్చునేందుకు అనువుగా 8 మ్యాట్ లను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా మఠం మహేష్ దంపతులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు తమ శక్తి మేర చేయుతనందిస్తామని అన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు లయన్ అశ్విని చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల ప్రగతికి దాతలు తమ వంతు సహకారం అందించాలని కోరారు. పాఠశాల విద్యార్థుల అవసరం మేరకు అవసరమైన మ్యాట్ లను పాఠశాలకు వితరణగా




అందజేసిన మఠం మహేష్ కుమార్ దంపతులను ఈ సందర్భంగా లయన్ అశ్విని చంద్రశేఖర్ సత్కరించారు. కాగా దాతలుగా లక్ష్మీ పల్లి పాఠశాలకు తమ వంతుగా సహాయం అందించిన మఠం మహేష్, సుస్వాని దంపతులకు ఆ పాఠశాల హెచ్ యం కల్పన ఉపాధ్యాయులు, అశ్విని చంద్రశేఖర్, విజయ లక్ష్మీ, నాగేశ్వర్ రెడ్డి లు కృతజ్ఞతలు తెలిపారు.

# పేదలకు సొంతింటి కల కలగానే మిగిలిపోతుంది!



అమ్మాయిపల్లి గ్రామంలోని పలు దళిత కుటుంబాలను విమర్శించిన బీజేపీ రాష్ట్ర నాయకులు, డిమాండ్


రాష్ట్ర బిజెపి నాయకులు కురువ చిన్న మల్లయ్య

మండల బిజెపి పార్టీ అధ్యక్షులు బొగ్గు కురుమయ్య

ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు కత్తి జానీ

మండల సీనియర్ నాయకులు ఉగ్ర నరసింహ

**చిన్నంబావి మండలం, (ప్రజాజ్యోతి) ఆగస్టు 13 బుధవారం** చిన్నంబావి మండల అమ్మాయిపల్లి గ్రామంలోని పర్యటించిన బీజేపీ.రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ దళిత మహిళ పూరి గుడిసెలో ఉన్న రాజేశ్వరి భర్త నారాయణ వికలాంగుడు నిరుపేద కుటుంబం పూరి గుడిసె పాడైపోయిన గుడిసెల్లో దుర్భర జీవనం గడుపుతున్నప్పటికీ, వారికి ప్రభుత్వం నుంచి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంలో విఫలమయ్యారు అని బీజేపీ రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రామంలోని పలు దళిత కుటుంబాలను ప్రత్యక్షంగా సందర్శించిన బీజేపీ రాష్ట్ర నాయకులు, కూలిపోయిన గుడిసెల్లో వర్షాలు, ఎండలు తట్టుకొని జీవనం సాగిస్తున్న పేదల సమస్యలను విన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే అర్హులైన దళితులకు మరియు బీసీల పలు కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలంటూ బీజేపీ రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. పేదల సమస్యలు పరిష్కరించకపోతే, గ్రామ స్థాయిలో లేదా చిన్నంబావి మండల



ఎంపీడీవో ఆఫీస్ ముందర ఆందోళనలు చేపడతామని బిజెపి రాష్ట్ర నాయకులు హెచ్చరించారు. అలాగే= పలువురు బిజెపి మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య తగర ఉగ్ర నరసింహ ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మాయి పల్లి గ్రామంలో,స్థానికంగా పేదల దళితుల సమస్యలను అడిగి తెలుసుకునేందుకు బిజెపి నాయకులు బృందంగా గ్రామంలోని దళితవాడలో పర్యటించారు పేదవారి గుడిసెలను సందర్శించారు. పాడుబడిన గుడిసెలో దళితులు జీవనం సాగిస్తున్న కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారి సమస్యలను విన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం నిజమైన లబ్ధిదారులకు అందాలని డిమాండ్ చేశారు. పథకాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా, అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే కేటాయించాలన్నారు. ప్రభుత్వం సరైన లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించకపోతే, బీజేపీ తరపున తీవ్రంగా నిరసనలు చేపడతామని. హెచ్చరించారు. పేద ప్రజల హక్కుల కోసం ఎప్పుడూ అండగా ఉంటామని, వారి.సమస్యలను.ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి దళితులకు ఇందిరమ్మ ఇల్లు వచ్చే వరకు పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో,బచ్చలకూర శంకరమ్మ, బండారు నారాయణ, సులిగిరి మద్దిలేటి, బచ్చలకూర శాలయ్య, బండారు బాలరాజు, తెలుగు గషేర్లు, బచ్చలకూర కురుమయ్య, దేవని స్వామి, సులిగిరి కురుమయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## టీబీ రోగులకు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ



**కల్వకుర్తి,ఆగస్టు 13( ప్రజా జ్యోతి):** కల్వకుర్తి పట్టణ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ బుధవారం టీబీ రోగులకు నాట్కో స్వచంద సంస్థ సహకారం తో ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డాక్టర్ భీమా చేతుల మీదుగా పోషణ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కిట్ల ద్వారా టీబీ రోగులకు పోషక ఆహారం లభించి త్వరగా కోలుకోవడానికి సహాయపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమణ రెడ్డి, మదన్ కుమార్, క్లస్టర్ సి హెచ్ ఓ శ్రీనివాస్, డి పి ఎం ఓ చంద్ర శేఖర్ ఆజాద్, డి ఈ ఓ సత్యనారాయణ, ఎస్ టి ఎస్ గౌరి కుమార్, పర్యవేక్షలు శ్రీనివాస్, వెంకట్ రాములు, బాలాజీ సింగ్, హెల్త్ అసిస్టెంట్లు రాంచంద్ర రెడ్డి, చంద్ర శేఖర్ , మోహన్, గోవర్ధన్,పారామెడికల్ సిబ్బంది ఆశ కార్యకర్తలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

.. స్థానిక ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి



**దేవరకద్ర ఆగస్టు 13 ప్రజా జ్యోతి** భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి కోరారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా అధికారులను ఎమ్మెల్యే అప్రమత్తం చేశారు. ఊక చెట్టు వాగు, పెద్ద వాగుల వరద ప్రవాహం, ప్రస్తుత పరిస్థితి అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే జియంఆర్ సరళసాగర్ కు వరద పెరిగి ఆటోమేటిక్ సైఫన్లు తెరుచుకోవడం తో దిగువ ప్రాంతాల ప్రజలు అప్రమత్తం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నేడు అర్ధరాత్రి లేదా రేపటికి పూర్తిస్థాయిలో కోయిల్ సాగర్ నిండి గేట్లు తెరిచే అవకాశం ఉన్నందున కోయిల్ సాగర్ పరిసర గ్రామాల ప్రజలు, అప్రమత్తంగా ఉండాలని సూచించి, అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇండ్లలో నుండి బయటకు రావద్దని ఎమ్మెల్యే జియంఆర్ కోరారు.

## మార్కెట్ వైస్ చైర్మన్ ను సన్మానించిన తాండావాసులు



**నర్వ ఆగస్టు ( ప్రజాజ్యోతి )** వనపర్తి జిల్లా ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దంతర్పల్ల కృష్ణారెడ్డి నీ నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలోని ఆయన స్వగృహం వద్ద నరవ మండలం బుద్దగాన్ తండా కు చెందిన రాజు నాయక్ తాండ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కిషన్ నాయక్, లక్ష్మణ్ నాయక్, నాయకులు కృష్ణారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు

# ఇందిరమ్మ ఇండ్లనిర్మాణానికి అసక్తికన బారుస్తున్న లబ్ధిదారులు

మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శరణప్ప



**నర్వ ఆగస్టు13( ప్రజాజ్యోతి )** నారాయణపేట జిల్లానర్వ మండల కేంద్రం తో పాటు ఆయా గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఆనందంతో అసక్తి కనబరుస్తున్నారని కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు శరణప్ప తెలిపారు, బుధవారం నర్వ మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇందు మంజూరైన లబ్ధిదారులకు పంచాయతీ కార్యదర్శి బుచ్చిరెడ్డి తో కలిసి ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు వేశారు, నర్వకు 24 గంటలు మంజూరు కాగా ఇప్పటికే 9 ఇండ్లకు, మ్ముగులు వేశారు మస్టి పల్లి మహేష్ అశ్విని, తనకు ఇందిరమ్మ ఇల్లును కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసినందుకు సంతోషిస్తూ తన నూతన గృహాన్ని నిర్మించుకొనుటకు ముగ్గు వేసుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి నర్వ గ్రామ సెక్రెటరీ బుచ్చారెడ్డిగారు, గ్రామ పెద్దలు. పి.కుర్మ రెడ్డి.కాంగ్రెస్ పార్టి మండల నాయకులు . రవీందర్ రెడ్డి గారు, నర్వ మండల కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ శరణప్ప గారు, నర్వ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్దలి అంజనేయ రెడ్డి గ్రామ, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పి. శేఖర్ రెడ్డి..బాబు.గడ్డం నర్సింలు , పి. పెద్ద పరశురామ్ రెడ్డి.పి వెంకట్రామరెడ్డి, గొల్ల అయ్యలప్పయాదవ్. పి. పరశురామ్ రెడ్డి.గ్రామ, కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ డి ఆంజనేయులు గారు, రాయికోడ్ మల్లేష్ సద్దాలి సత్యరెడ్డి పి.అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# దేవరకద్ర లో తీవ్ర యూరియా కొరత..

వేరే మందు బస్తా తీసుకుంటేనే యూరియా బస్తా ఇస్తాం..

ఫెర్టిలైజర్స్ యజమానుల ఇష్టారాజ్యం – చోద్యం చూస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు..

అధిక ధరలకు యూరియా విక్రయిస్తున్న ఫెర్టిలైజర్ దుకాణాలపై చర్యలు తీసుకోవాలి..

సిపిఐ ఎంఎల్ మాస్ జిల్లా కమిటీ సభ్యులు సాంబశివుడు..



**దేవరకద్ర ఆగస్ట్ 13 ప్రజా జ్యోతి** ఒకవైపు ప్రభుత్వం యూరియా కొరత లేదు అని స్పష్టం చేసినప్పటికీ దేవరకద్రలో మాత్రం దీనికి విరుద్ధంగా నడుస్తున్నది అని జిల్లా సిపిఐ ఎంఎల్ మాస్ కమిటీ సభ్యులు సాంబశివుడు అన్నారు. బుధవారము ఆయన రైతులతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ దేవరకద్రలో ఉన్న అన్ని ఫెర్టిలైజర్స్ దుకాణాలలో యూరియా కొరత ఉందని రైతులు లబోదిబోమని మొత్తుకుంటున్నారు. ఏదైనా ఒక మందుబస్తను లేదా గంట మందును తీసుకుంటేనే యూరియా బస్తా ఇస్తామని షాప్ యజమానులు చెబుతున్నారని ఆ మందుతో అవసరం లేకున్నా కేవలం యూరియా కోసమే ఆ మందు వేల రూపాయలు పెట్టి కొనవలసి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యూరియా కావలసిన రైతులు గత్యంతరం లేక షాప్ యజమానులు చెప్పిన విధంగా కొంటున్నారు. జిల్లా మండల సంబంధిత అధికారులకు ఈ విషయం తెలిసినా కూడా షాప్ యజమానులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. యూరియా కొరతను ఉన్నట్లు సృష్టించి ఫెర్టిలైజర్స్ షాప్ యజమానులు లక్షల్లో ఆదాయం పొందుతున్నారు. ఫెర్టిలైజర్ షాపుల్లో నిల్వ ఉన్న యూరియాను కూడా అధిక ధరలకు విక్రయించడం వలన రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద యూరియా కోసం పడికాపులు కాస్తున్నారు. ఇకనైనా రైతుల బాధను అర్థం చేసుకొని దేవరకద్రలో యూరియా కొరత లేకుండా చూడాలని ఆయన కోరుతున్నారు.

## భూ నిర్వాసితులకు అండగా ఉంటాం

– పేట ఎమ్మెల్యే చిట్టెం పర్నికా రెడ్డి



**దామరగిద్ద ఆగస్టు 13(ప్రజాజ్యోతి):** భూ నిర్వాసితులకు అండగా ఉంటామని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి తెలిపారు. నారాయణపేట – కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూమి కోల్పోయిన ఊట్కూరు మండలం బాపూర్ దామరగిద్ద మండలం బాపన్ పల్లి నారాయణపేట మండలం పేర పళ్ళ కౌరంపల్లి శివారులోని దాదాపు 71 మంది రైతులకు చెందిన 51.36 ఎకరాల భూమికి సంబంధించిన 7కోట్ల 7లక్షల నష్టపరిహారం చెక్కులను బుధవారం సాయంత్రం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీవో రామచందర్ నాయక్ తో కలిసి ఎమ్మెల్యే రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి మాట్లాడుతూ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం పూర్తయితే ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని ఆమె తెలిపారు. వాస్తవానికి రాష్ట్రంలో ఏ ప్రాజెక్టు కింద భూములు పోయినా ఇంత వరకు ఇంకా రైతులకు నష్టపరిహారం పూర్తి స్థాయిలో అందలేదని మన జిల్లా సీఎం రేవంత్ రెడ్డి ఉన్నందుకే భూములు కోల్పోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం డబ్బులను అందజేయడం జరుగుతుందన్నారు. భూనిర్వాసితులు నిరాశ చెందవద్దని ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిలో భూనిర్వాసితులకు తగిన ప్రాధాన్యత కల్పిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ భూములను ఇవ్వడం అభినందనీయం అన్నారు. రైతుల మేలు మరచిపోలేమని తెలిపారు. ఇన్నేళ్లు ఎడారిగా ఉన్న ఈ ప్రాంతం నారాయణపేట కోడంగల్ ఎత్తిపోతల పథకంతో పచ్చబడుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శివారెడ్డి దామరగిద్ద విండో అధ్యక్షుడు పుట్టి ఈదప్ప నారాయణపేట దామరగిద్ద ఊట్కూరు తహాశీల్దార్లు అమరేంద్ర కృష్ణ తిరుపతయ్య చింత రవి ఆర్డిఓ ఆఫీస్ డీటీ బాల్ రాజ్ కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు సలీం యువజన కాంగ్రెస్ నాయకులు మధు కోట్ల రవి రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## అంబులెన్స్ సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉండాలి

నాగర్ కర్నూల్ జిల్లా మేనేజర్ శ్రీనివాసులు

108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ



**కల్వకుర్తి,ఆగస్టు 13 (ప్రజా జ్యోతి):** అంబులెన్స్ సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉండాలని నాగర్ కర్నూల్ జిల్లా మేనేజర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. జీవీకే ఈఎంఆర్ఐ కల్వకుర్తి పట్టణంలోని 108 అంబులెన్స్ ను నాగర్ కర్నూలు జిల్లామేనేజర్ శ్రీనివాసులు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ లో అంబులెన్స్ లోని వివిధ రకాల పరికరాలు వాటి పనితీరు మందులు, రికార్డులను,పరిశీలించారు. ఏదైనా పరికరాలు పని చేయకపోతే వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి అంబులెన్స్ లో ఉండేటట్లు సరిచూసుకోవాలని ఆయన పేర్కొన్నారు. కేసు వచ్చిన తక్షణమే 108 అంబులెన్సులు సంబంధిత ప్రదేశానికి చేరుకొని క్షతగాత్రులను దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని ఆయన పేర్కొన్నారు. అంబులెన్స్ సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉండాలని నాణ్యమైన వైద్యాన్ని అందించాలని. ఈ కార్యక్రమంలో అంబులెన్స్ సిబ్బంది ఈఎంటి శ్రీనివాస్, పైలట్ శ్రీనివాస్, ఉన్నారు.

**రాజాపూర్ ఆగస్టు 13 ప్రజాజ్యోతి**



షా గార్డెన్ ఫంక్షన్ హాల్ లో రంగారెడ్డిగూడ గ్రామానికి చెందిన కీ"శే బైరమోని శ్రీను కూతురు ప్రశాంతి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి డా"సి.లక్ష్మారెడ్డి , బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి వారితో పాటు మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలను నిరోదించడంలో ప్రతి ఒక్కరు బాగస్వాములు కావాలి

జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ

**జగిత్యాల :** మాదకద్రవ్యాల వ్యతిరేక పోరాటం కేవలం ఒక వ్యక్తిగత బాధ్యత మాత్రమే కాక, సామాజిక కర్తవ్యంగా గుర్తిస్తూ, మాదకద్రవ్యాల రహిత సమాజం నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం మేరకు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో క్రియాశీలా భాగస్వామి అవుతానని, డ్రగ్స్

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

: జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



మహబూబ్ నగర్ ఆగస్టు 13 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) రానున్న రెండు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసినందున అన్ని శాఖలు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. బుధవారం కలెక్టరేట్లోని వి.సి కాన్ఫరెన్స్ హాల్ నుంచి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ. నర్సింహా రెడ్డి, జిల్లా అధికారులతో కలిసి భారీ వర్షాల వల్ల తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, వన మహోత్సవం, ఇందిరమ్మ ఇండ్లపై ఎం.పి.డి.ఓ.లు, ఎం. పి. ఓ.లు, మున్సిపల్ కమిషనర్లు,పంచాయతీ కార్యదర్శులు, ఇతర శాఖల అధికారులతో వెబెక్స్ సమావేశం నిర్వహించి వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. పట్టణాలు, గ్రామాలు, తండాలలో ప్రజలను కూడా అప్రమత్తం చేయాలని, ఎక్కడ కూడా ఏ చిన్న అవాంఛనీయ సంఘటన చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఆయా శాఖల అధికారులు, సిబ్బంది కార్యస్థానాల్లో అందుబాటులో ఉంటూ, క్షేత్రస్థాయి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని, ఎక్కడైనా ప్రజలకు ఇబ్బందులు ఏర్పడితే వెంటనే సహాయక చర్యలు చేపట్టేలా అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉండాలన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి మొదలుకుని జిల్లా పంచాయతీ అధికారి వరకు, ఆశాలు, ఏఎన్ఎంల నుండి జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి వరకు ఇలా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అందరూ కార్యస్థానాల్లో ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితి దృష్ట్యా సెలవులను కూడా రద్దు చేయడం జరిగిందని గుర్తు చేశారు. రానున్న 48 గంటలలో భారీ వర్షాలు కారణంగా ప్రజలు ఇంటి పరిసరాలలో పరిశుభ్రత ఉండే విధంగా,కాచి వడ పోసిన నీరు తాగాలని టామ్ టామ్ ద్వారా తెలియచేయాలని అన్నారు లోతట్టు ప్రాంతాలలో ఇండ్లలోకి వరద నీరు వచ్చే అవకాశం ఉన్నందున ముందుగానే పునరావాస కేంద్రాలలోకి తరలించాలని, వారికి ఆహార సదుపాయాలు,వసతి కల్పించాలని అన్నారు.ప్రతి గ్రామంలో పునరావాస సహాయ కేంద్రాలను గుర్తించాలని అన్నారు. విద్యుత్, రెవెన్యూ, పోలీసు, ఆర్అండ్ బీ, పంచాయితీరాజ్, ఇరిగేషన్ శాఖలను సమన్వయం చేసుకుని ప్రమాదకరంగా ఉండే ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా భారీ వర్షాల వల్ల జిల్లాలో ఎలాంటి ప్రాణ నష్టం (మనుషులు/ జంతువులు) జరగకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. ఎన్.డి.ఆర్.ఎఫ్.20 మంది టీం, గ్రామాల్లో ఆపద మిత్ర వాలంటీర్ ల సేవలు అత్యవసర పరిస్థితి లో వినియోగించుకోవాలని అన్నారు. చేపల వేట, ఈత కోసం చెరువులు, కాలువలు, రిజర్వాయర్లలోకి దిగకుండా కట్టడి చేయాలని, అవసరమైన చోట పోలీసు బందోబస్తు, పికెటింగ్ లను ఏర్పాటు చేయించాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో కాజువే ల దగ్గరకు ప్రజలు ఎవ్వరు కూడా వెళ్ల కుండ బారికేడ్స్ ఏర్పాటు చేయడము జరుగుతుందన్నారు.ఇదివరకు వరద ప్రభావానికి గురైన ప్రాంతాలపై మరింత ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ, అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తు చేస్తూ, అలాంటివి పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

గ్రామాల్లో పట్టణాల్లో నీరు నిల్వ లేకుండా చూడాలని, ఓపెన్ ప్లాట్ లలో చెత్త చెదారం తొలగించాలని, ప్లాట్ యజమానులకు నోటీస్ అందచేసి పెనాల్టీ విధించాలని సూచించారు. మంచి నీటి ట్యాంక్ లు క్లోరినేషన్ చేయాలని, నీటి నిల్వ ప్రాంతాల్లో దోమలు పెరిగి నీటి సంబధిత వ్యాధులు, డెంగ్యూ ప్రబలే ప్రమాదం ఉందని అన్నారు. జిల్లాలో 27 ప్రాంతాలలో డెంగ్యూ కేసులు ఎక్కువగా వస్తున్నట్లు గుర్తించినట్లు అటువంటి ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి తో పారిశుధ్య చర్యలు విస్తృతంగా చేపట్టాలని సూచించారు. భారీ వర్షాల వల్ల ఎక్కడైనా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడితే, తక్షణమే స్పందిస్తూ పునరుద్ధరణ చర్యలు చేపట్టేలా సిబ్బందిని క్షేత్రస్థాయిలో సిద్ధంగా ఉంచాలని ట్రాన్స్కో ఎస్.ఈ.ని ఆదేశించారు. తెగిన విద్యుత్ వైర్ ల సమీపంలోకి ప్రజలు వెళ్ళకుండా చూడాలన్నారు. వరద నీటి కారణంగా వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నందున అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లు, ఆసుపత్రులలో వైద్యులు, సిబ్బంది విధుల్లో అందుబాటులో ఉండాలని, అవసరమైన ఔషధ నిల్వలను సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. శిథిలావస్థకు చేరిన ఇళ్ళలో ఉంటున్న వారిని తక్షణమే ఖాళీ చేయించాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు. భారీ వర్షాలు, పిడుగుపాటు వల్ల మూగజీవాలకు సైతం ప్రాణనష్టం జరిగే అవకాశాలు ఉన్నందున, ఈ విషయం రైతులను, పశువుల పెంపకందార్లను అప్రమత్తం చేయాలని సూచించారు. విద్యుత్, రెవెన్యూ, పోలీసు, ఆర్అండ్ బీ, పంచాయితీరాజ్, ఇరిగేషన్, వైద్యారోగ్యం, వ్యవసాయ తదితర శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పనిచేస్తూ, జిల్లాలో భారీ వర్షాల వల్ల ఎలాంటి ఘటనలు జరుగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. రైతులకు యూరియా సరఫరా లో ఇబ్బంది లేకుండా పర్యవేక్షణ చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్సులో జిల్లా పంచాయతీ అధికారి పార్థ సారథి, జడ్.పి. సి.ఈ. ఓ వెంకట రెడ్డి, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. వరదలు, ప్రమాదాలు సంభవిస్తే అత్యవసర పరిస్థితుల్లో కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 08542 241165 కు సమాచారం అందించాలని, కంట్రోల్ రూం 24 గంటకు పనిచేస్తుందని కలెక్టర్ వివరించారు.

## పోచమ్మ తల్లి ప్రజలను చల్లగా చూడమ్మా

మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్



**కల్వకుర్తి, ఆగస్టు 13( ప్రజా జ్యోతి):** పోచమ్మ తల్లి కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలను చల్లగా చూడాలమ్మా అని అమ్మవారిని వేడుకున్నానని మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్నారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని శ్రీమత పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠ,బోనాల కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.శ్రీమాతా పోచమ్మ ఆశీస్సులు కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రతి సంవత్సరం ఈ బోనాల పండుగ ను అంగరంగ వైభవంగా నిర్వహించాలని నిర్వాహకులను కోరారు. శ్రీ మాత పోచమ్మ విగ్రహం ప్రతిష్ఠ, బోనాల కార్యక్రమానికి ఆహ్వానించిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షులు సూర్య ప్రకాష్ రావు, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు భావండ్ల మధు, మాజీ జెడ్పిటిసి నరసింహ, జాగృతి జిల్లా అధ్యక్షులు దారామోని గణేష్, మాజీ కౌన్సిలర్ నూనె యాదమ్మ శ్రీనివాస్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు గుమ్మకొండ రాజు, సురేష్ గౌడ్, రవి, అల్లుడు కృష్ణ, కేశవులు, యాదయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

వర్షాల నేపథ్యంలో ప్రజలు ఎవరు బయటకు రావద్దు




**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) ఆగస్టు 13:** గత కొన్ని రోజుల నుంచి జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు ఎవరు బయటకు రావద్దని వివిధ మండలాల ఎమ్మార్వోలు బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా వాగులు వంకలు పొంగి పొందుతుంటాయి కాబట్టి ప్రజలు తగు జాగ్రత్తలు పాటిస్తూ పొలాలకు వెళ్లాలని వారు తెలిపారు. వర్షం కురుస్తున్న సమయంలో పిల్లలు వృద్ధులు ఎవరు బయటకు వెళ్ళరాదని అవసరమైతే తప్ప బయటకు రావాలని వారు తెలిపారు. అలాగే కరెంటు స్తంభాలను ముట్టుకోరాదని కరెంట్ స్తంభాలను ముట్టుకోవడం వల్ల కరెంటు షాక్ గురై అవకాశం ఉంటుందని వారందరూ తెలిపారు. వాగులు వంకలు ఉప్పొంగి పొర్లుతున్న సమయంలో యువకులు ప్రజలు ఫోటోల సెల్ఫీలు లాంటి కార్యక్రమాలు చేయరాదని అలా చేసినట్లయితే ప్రమాదాల గురయ్యే అవకాశం ఉంటుందని వారు తెలిపారు.

## కురుస్తున్న భారీ వర్షాల దృశ్య అందరూ అప్రమత్తంగా ఉండాలి

- భారీ వర్షాల కారణంగా రెడ్ అలర్ట్ లోకి వనపర్తి జిల్లా
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 13 (ప్రజా జ్యోతి):** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ నుంచి అతి భారీ వర్షాల కారణంగా వనపర్తి జిల్లా ఎల్లో జోన్ నుంచి రెడ్ జోన్ లోకి చేరుకుందని వాతావరణ అధికారులు తెలియజేశారు. కావున వనపర్తి నియోజకవర్గంలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ అత్యవసర పరిస్థితుల్లోనే ప్రయాణాలు చేయాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సూచించారు. మట్టి మిద్దెల్లోనూ శిథిలావస్థకు చేరుకున్న ఇళ్లల్లోనూ నివాసం ఉండేవారు ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చూసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అత్యవసరం ఉంటేనే ప్రయాణాలు చేయాలని వాగులు వంకలు ఉన్నచోట ప్రయాణాలు చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు. వర్షాల కారణంగా ఇబ్బంది పడే వారికి నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు చేయూతనందించి సహకరించాలని ఆయన కోరారు. వర్షం కారణంగా ఎవరైనా అత్యవసర ఇబ్బందులకు గురైతే 9494216666 తనకు నేరుగా ఫోన్ చేయాలని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోనూ అత్యవసర సమయాల్లో ఆదుకునేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని ఎటువంటి సమస్య ఉన్న 08545-220351- 233525 కంట్రోల్ రూమ్ కు ఫోన్ చేయాలని ఎమ్మెల్యే సూచించారు.